# మహిళలకు ధైర్యం 'కోరుకంటి'


కోల్‌సిటీ : ఎల్‌బీ నగర్‌లో ప్రచారం చేస్తున్న నగర పాలక కో-ఆప్షన్ తస్నీం భాను

- కారు గుర్తుకే ఓటేసి గెలిపిద్దాం..
- ఎల్‌బీ నగర్‌లో బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

కోల్‌సిటీ, నవంబర్ 4: ఈ ప్రాంత మహిళలకు అన్నగా, ధైర్యంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఉంటున్నాడని రామగుండం నగర పాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను అన్నారు. 32వ డివిజన్ పరిధిలోని ఎల్‌బీ నగర్‌లో శనివారం మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. సీఎం కేసీఆర్ రూపకల్పన చేసిన మ్యానిఫెస్టోలోని కొత్త పథకాల ఆవశ్యకతపై గడప గడపకూ వెళ్లి అవగాహన కల్పించారు. రామగుండం అభివృద్ధి ఎమ్మెల్యే చందర్‌తోనే సాధ్యమైందని, అసాధ్యం అనుకున్న వాటిని చేసి చూపించారన్నారు. విజయమ్మ ఫౌండేషన్ ద్వారా 50 డివిజన్లలో 50 కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి 5వేల మంది మహిళల్లో మనో ధైర్యం నింపిన ఘనత చందర్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో చందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నైమా ఫర్జానా, మైమూన, ఆస్మా, అర్షియా, ఫిర్దోస్, హబీబా అధిక సంఖ్యలో ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

**18వ డివిజన్‌లో విస్తృత ప్రచారం**

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 4 : పట్టణంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. 18వ డివిజన్ కార్పొరేటర్ బాదే అంజలీదేవీ ఆధ్వర్యంలో హనుమాన్‌నగర్‌లో గూలాబీ శ్రేణులు ఇంటింటా ప్రచారం కొనసాగించారు. తొమ్మిదేండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు గడిచిన నాలుగున్నర యేండ్లుగా రామగుండం ఎమ్మెల్యేగా చందర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. సంక్షేమపథకాలు మరింత మందికి అందాలంటే రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి చందర్ గెలువాల్సిన అవశ్యకత గురించి వివరంగా తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే అబద్దపు మాటలు నమ్మవద్దని కోరారు. మాజీ కార్పొరేటర్ కొండ్ర స్టాలిన్‌గౌడ్, గూడెల్లి రాంచందర్, దాసరి శ్రీనివాస్, దాసరి బాలరాజు, పులి రాకేశ్, పరకాల ప్రశాంత్‌గౌడ్, విజయ చంద్రశేఖర్, నాగమణి, ముద్దసాని సంధ్యారెడ్డి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.


యైటింక్లయిన్ కాలనీ : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


పాలకుర్తి : నినాదాలు చేస్తున్న యవకులు

# బీఆర్‌ఎస్‌లోకి కొత్తపల్లి యువత

పాలకుర్తి, నవంబర్4: పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు శనివారం ఎమ్మెల్యే కోరుకంటిచందర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన పారుపల్లి మహేష్, పారుపెల్లి లక్ష్మన్, జాడి భూమయ్య, సంతు వెంకటేశ్, బండారి గణేశ్, బుచ్చన్నలతో పాటు సుమారు 50 మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఉద్యమనాయకుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో రామగుండం నియోజవకవర్గం అభివృద్ధి చెందుతుందని,రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సంతపూరి ప్రియాంక, జాడి మల్లేశఖ, బత్తుల సది, కో అప్షన్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలి**

గోదావరిఖని, నవంబర్ 4: బీఆర్‌ఎస్ రామగుండం కార్పొరేషన్ అధికార ప్రతి నిధులుగా సదానందం, ఎంచర్ల మహేశ్‌ను ఆ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియమించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తూ ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల ఔన్నత్యాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు.



బస్సు ముందు కొబ్బరికాయ కొడుతున్న బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి లక్ష్మణ్‌రావు

# ఆత్మీయ సమ్మేళనానికి తరలిన ఖని న్యాయవాదులు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 4: హైదరాబాద్ జలవిహార్‌లో శనివారం నిర్వహించిన న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనానికి గోదావరిఖనికి చెందిన బీఆర్‌ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. రామగుండం నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు బస్సు ముందు కొబ్బరికాయకొట్టారు. ఇక్కడ ఇక్కడ మున్సిపల్ కార్పొరేటర్ బాలరాజ్ కుమార్, బీఆర్‌ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు మేడ చక్రపాణి, ఉపాధ్యాక్షుడు రాకం దామోదర్, నడిపల్లి కిషన్‌రావు, కొప్పుల నరేశ్ కుమార్, సలహాదారులు ముచ్చకుర్తి కుమార్, దాదాసలాం, నాయకులు గోషిక ప్రకాశ్, ఎరుకల ప్రదీప్‌కుమార్, ఎండీ ఉమర్, గుర్రాల రాజేందర్, సానం మురళి, మెండే నాగరాజు, గుజ్జేటి సత్య నారాయణ, సిరిమల్ల అనిల్ ఉన్నారు.

# మరణించినా.. మరో ఇద్దరికి చూపునిచ్చి


రాజ్‌కుమార్(ఫైల్)

కోల్‌సిటీ, నవంబర్ 4: గోదావరిఖని కాకతీయ నగర్‌కు చెందిన కాటిపెల్లి రాజ్‌కుమార్ (38) అనే యువ సింగరేణి కార్మికుడు తాను మరణించినా.. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాడు. రాజ్‌కుమార్ అనారోగ్య సమస్యలతో శనివారం ఉదయం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని కుటుం బ సభ్యులను కోరగా, సదాశయ ఫౌండేషన్ ప్రధా న కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధి కేఎస్ వాసు ఆధ్వర్యంలో టెక్నీషియన్ ఆరిఫ్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంక్‌కు తరలించారు. రాజ్‌కుమార్‌కు నివాళులర్పించా రు. సమస్యలను మనోధైర్యంతో ఎదుర్కోవాలని ఆత్మహత్య చేసుకోవద్దని సూచించారు. నేత్రదాత తల్లి ప్రమీల, భార్య మహేశ్వరి,కుటుంబ సభ్యులను అభినందించారు.

## న్యాయవిజ్ఞాన సదస్సు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 4: గోదావరిఖని ఆర్టీసీ డిపోలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులు సేవలు అందించాలన్నారు. ఇక్కడ ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం, లోక్ అదాలత్ సభ్యులు శంకర్, న్యాయవాదులు ఆరే మధు, సభా తబుసం, ప్రవళిక, లీగల్ వాలంటరీ సుజాత ఉన్నారు.

## దేశీదారు పట్టివేత

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 4: రామగుండం రైల్వేస్టేషన్‌లో శుక్రవారం రాత్రి రామగుండం ఎక్సైజ్ పోలీసులు భారీగా దేశీదారు పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సుంకరి రమేశ్ తెలిపారు. బల్లార్ష నుంచి వచ్చే రామగిరి రైలును తనిఖీ చేసి 155 మద్యం బాటిళ్లు, 150కిలోల పటిక పట్టుకున్నారు. నిందితులు రైలులోని జనరల్ బోగిలో బాత్‌రూంలో పెట్టి తరలిస్తుండగా పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. సోదాల్లో ఎక్సైజ్ అధికారులు శారద, విజయ్, సిబ్బంది ఖదీర్, ప్రసాద్, తిరుపతి, రాజు, రాజ్‌కుమార్ ఉన్నారు.

## గీత కార్మికుడి నిరసన

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 4: రామ గుండం గీత కార్మికుల కల్లు సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలని శనివారం ఎల్కల పల్లిలో రవీందర్‌గౌడ్ అనే గీతా కార్మికుడు నిరసన దీక్ష చేపట్టారు. గ్రామంలోని మహత్మగాంధీ విగ్రహం వద్ద ఉదయం నుంచి సాయంత్ర వరకు దీక్ష చేపట్టారు.

# ప్రభుత్వ పాఠశాలను కాపాడుకుందాం

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 4 : ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని బెస్ట్ రన్నర్స్ సంస్థ ప్రతినిధి కోలేటీ సతీష్ కుమార్ అన్నారు. రామగిరి మండలంలోని వెంకట్రావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సుమారు లక్ష రూపాయల విలువైన సామగ్రిని పాఠశాలకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే చదువుకుంటున్నారని, అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కంప్యూటర్,ప్రింటర్, బ్యాగ్స్ ఇతర స్టడీ మెటిరియల్ సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. హెచ్ఎం కొమురయ్య, విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాస్, ప్రవళిక, ఉపాధ్యాయులు చంద్రయ్య, మ హేశ్, స్వామి, లక్ష్మయ్య, రజితారెడ్డి, కేఎం థెరిస్సా, మాధవి, మైథలి, సంస్థ ప్రతినిధులు కోలేటి సంపత్ కుమార్, లింగమూర్తి, శేఖర్ ఉన్నారు.


పాఠశాలకు కంప్యూటర్, ఇతర సామగ్రి అందజేస్తున్న సతీశ్ కుమార్

# మ్యాగ్జిన్‌లో సమస్యలు పరిష్కరించాలి

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 4 : సింగరేణి సంస్థ ఆర్జీ–2 ఏరియాలోని మేయిన్ మ్యాగ్జిన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ యాజమాన్యాన్ని కోరారు. శనివారం మ్యాగ్జిన్ సందర్శించగా కార్మికులు దృష్టికి తీసుక వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. మ్యాగ్జిన్‌లో అవసరమైన సిబ్బందిని నియమించకపోవడం, సైకిల్‌షెడ్డు, రెస్ట్‌రూమ్స్, మరుగుదొడ్లు లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆరు నెలలుగా కార్మికులు వీటిపై యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించకపోవడం సరికాదన్నారు. యాజమాన్యం స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట స్వామి, శ్రీనివాస్, రాజేశ్ ఉన్నారు.


ఉద్యోగులతో మాట్లాడుతున్న శ్రీనివాస్